విజయదశమి శుభాకాంక్షలు

మానసిక ఆరోగ్యం ముఖ్యమే..

లక్ష్మీపురం: శారీరకంతో పాటు మానసిక ఆరోగ్యం కూడా బాగున్న వ్యక్తినే పరిపూర్ణ ఆరోగ్యవంతుడిగా పరిగణిస్తారని ప్రముఖ మానసిక వైద్య నిపుణులు కె.సురేష్‌కుమార్ అన్నారు. శరీరానికి జబ్బులొచ్చినట్లే మనస్సుకి కూడా వస్తాయని, వాటిని సకాలంలో గుర్తించి చికిత్సలు పొందడం ముఖ్యమని తెలిపారు. అరండల్‌పేటలోని అవగాహన సంస్థ కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన మానసిక ఆరోగ్య దినోత్సవం కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. మానసిక ఒత్తిడిలో ఉన్న వ్యక్తుల్లో కోపం, చిరాకు, భయం, దిగులు నిద్రలేనితనం ఉంటాయని, వీటికి తగిన చికిత్సలు తీసుకోకపోతే క్రమేపీ శారీరక రుగ్మతలుగా మారతాయని తెలిపారు. కార్యక్రమంలో సంస్థ కార్యదర్శి కొండా శివరామిరెడ్డి, ఆరోగ్య ప్రచారకులు వి.వి. రావ్, సభ్యులు పాల్గొన్నారు.

సందడిగా దసరా వేడుకలు

అవగాహన సంస్థ కార్యాలయంలో శుక్రవారం దసరా వేడుకలు నిర్వహించారు.


ఏటీ అగ్రహారం శంకర గాయత్రీ దత్త సాయి సత్యదేవ మందిరంలో ..


రవీంద్రనగర్ రామలింగేశ్వర స్వామి దేవస్థానంలో ..


ఎస్‌వీఎన్ కాలనీ శ్రీ వెంకటేశ్వరస్వామి దేవస్థానంలో...


కొరిటెపాడు గాంధీ బొమ్మ కూడలిలోని శ్రీకోదండ రామాలయంలో..


మల్లికార్జున పేట శివాలయంలో ..

జయ జయహే మహిషాసుర మర్దిని

దేవీ శరన్నవరాత్రులలో భాగంగా తొమ్మిదో రోజైన శుక్రవారం ఆదిపరాశక్తి స్వరూపమైన అమ్మవారు మహిషాసురమర్దినిగా దర్శనమిచ్చారు. అరుణారుణశోభతో ప్రకాశిస్తూ దేదీప్యమానంగా వెలిగారు. అఖండ హారతులు, వేదమంత్రాల మధ్య జగజ్జనని సర్వశుభశోభితై భాసిల్లింది.అధిక సంఖ్యలో భక్తులు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. దేవాలయాలలో సర్వమంగళకారిణియైన లోకమాతకు అర్చనలు, ప్రత్యేక పూజలు, నైవేద్యాలతో విశేషంగా పూజలు నిర్వహించారు.

- నగరంపాలెం


బృందావన్ గార్డెన్స్ శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో...


అరండల్‌పేట శ్రీలక్ష్మీనారాయణస్వామి దేవస్థానంలో..


కృష్ణనగర్ శ్రీవెంకటేశ్వరస్వామి దేవస్థానంలో..


మల్లారెడ్డినగర్ అయ్యప్పస్వామి దేవాలయంలో ..


బ్రాడీపేట శ్రీశంకర మందిరంలో ..

బ్రహ్మారెడ్డిని సత్కరించిన ఎమ్మెల్సీ అప్పిరెడ్డి


బ్రహ్మారెడ్డిని సత్కరిస్తున్న ఎమ్మెల్సీ అప్పిరెడ్డి, పక్కన పోలూరి తదితరులు

పట్నంబజారు: వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ఎమ్మెల్సీ లేళ్ళ అప్పిరెడ్డిని విద్యానగర్‌లోని ఆయన నివాసంలో రాష్ట్ర బార్ కౌన్సిల్ క్రమశిక్షణ సంఘం చైర్మన్‌గా నియమితులైన వట్టిజొన్నల బ్రహ్మారెడ్డి శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. బ్రహ్మారెడ్డి వెంట గుంటూరు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కాసు వెంకటరెడ్డి, పార్టీ లీగల్ విభాగం రాష్ట్ర నేత పోలూరి వెంకటరెడ్డి, జిల్లా అధ్యక్షుడు సీడీ భగవాన్, ఇతర న్యాయవాదులు ఉన్నారు. ఈ సందర్భంగా బ్రహ్మారెడ్డిని దుశ్శాలువ, జ్ఞాపికతో అప్పిరెడ్డి ఘనంగా సత్కరించారు. అనంతరం ఎమ్మెల్సీ మాట్లాడుతూ న్యాయం పక్షాన నిలబడే న్యాయవాది బ్రహ్మారెడ్డి అని అన్నారు. కార్యక్రమంలో కళ్ళం వెంకట రమణారెడ్డి, పి.బాబూరావు, మొండితోక శ్రీనివాసరావు, కొమ్మారెడ్డి రామకృష్ణారెడ్డి, అడపా ఇందిర, క్రాంతి తదితరులు ఉన్నారు. విజయదశమి పురస్కరించుకుని ప్రజలకు ఎమ్మెల్సీ లేళ్ళ అప్పిరెడ్డి శుభాకాంక్షలు తెలిపారు.

అవోపా ఆధ్వర్యంలో గో సేవ



గుంటూరు ఎడ్యుకేషన్: శ్రీ దేవీ శరన్నవరాత్రులను పురస్కరించుకుని గుంటూరువారితోటలోని రాధాకృష్ణ గోశాలలో శుక్రవారం ఆర్య వైశ్య అఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ (అవోపా) ఆధ్వర్యంలో గో సేవ, గోపూజ నిర్వహించారు. ఈ సందర్భంగా అవోపా సభ్యులు గోవులను శుభ్రంగా కడిగారు. పసుపుకుంకుమలతో పూజలు నిర్వహించి ఆహారాన్ని అందించారు. మహిళలు లలితా సహస్రనామ పారాయణంతో పాటు కుంకుమ పూజలు నిర్వహించారు. అవోపా గుంటూరు శాఖ అధ్యక్షుడు కేవీ బ్రహ్మం మాట్లాడుతూ దేవీ శరన్నవరాత్రుల్లో గోమాతను పూజించడం వల్ల అష్ట ఐశ్వర్యాలు సిద్ధిస్తాయని తెలిపారు. గ్రహ దోషాల నివారణ జరుగుతుందని, గోవు ఉత్పత్తులు ఉపయోగించడం వల్ల దీర్ఘకాలిక రోగాలు నివారణ జరుగుతాయని చెప్పారు. అనంతరం మహిళలు అమ్మవారికి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా సభ్యులకు గో ఉత్పత్తులను పంపిణీ చేశారు. మహిళలకు పాటల పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో కార్యదర్శి రాధాకృష్ణయ్య, కోశాధికారి మహంకాళి శ్రీనివాసరావు, గోపాలరావు, చామర్తి రమేష్, కంచర్ల వెంకటేశ్వర్లు, సభ్యులు పాల్గొన్నారు.

ఆలయాలకు స్వయం ప్రతిపత్తిపై హర్షం

నగరంపాలెం: దేవాదాయ శాఖ పరిధిలోని ఆలయాలకు స్వయం ప్రతిపత్తి కల్పిస్తూ రాష్ట్ర ప్రభుత్వం జీవో జారీ చేయడంపై ఆంధ్రప్రదేశ్ అర్చక సేవా సంఘం రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు నారాయణం వేణుగోపాల్, జంధ్యాల వెంకటరామలింగేశ్వరశాస్త్రి శుక్రవారం ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. ఈ జీవో విడుదలతో ఏపీలోని దేవాలయాలకు ఆచార, సంప్రదాయాలకు భంగం వాటిల్లకుండా ఉంటుందని వారు పేర్కొన్నారు. సీఎం చంద్రబాబు, డీసీఎం పవన్ కల్యాణ్, దేవదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

భక్తిశ్రద్ధలతో చండీ హోమం



నగరంపాలెం: దేవీ శరన్నవరాత్రుల్లో భాగంగా మారుతీనగర్‌లోని శ్రీ కంచికామకోటి పీఠ శ్రీ మారుతీ దేవాలయ ప్రాంగణంలో శుక్రవారం గో పూజ, బాల పూజ, సువాసిని పూజలు, అమ్మవారికి సహస్రనామార్చనలతో పాటు చండీ హోమం నిర్వహించారు. ప్రదోషకాల సహస్రనామార్చన, అమ్మ వారికి నీరాజనం, మహా మంత్రపుష్పం నిర్వహించి, భక్తులకు తీర్థప్రసాదాలు అందించారు.